



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 25-06-2022 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 238 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## ద్రౌపదీ ముర్మూ..నామినేషన్ దాఖలాలు

### హాజరైన ప్రధాని, కేంద్రమంత్రులు



దిల్లీ: రాష్ట్రపతి ఎన్నిక లో ఎన్డీయే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ద్రౌపదీ ముర్మూ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ రోజు ఉదయం దిల్లీలోని ఒడిశా భవన్ నుంచి పార్లమెంట్‌కు చేరుకున్న ఆమె.. తన పత్రాలను సమర్పించారు. ఆమె వెంటే వచ్చిన ప్రధాని మోదీ వాటిని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. దానికి ముందు ఆమె పార్లమెంట్ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బిర్సా ముండా విగ్రహాల వద్ద నివాళులు అర్పించారు. రాష్ట్రపతి అభ్యర్థిగా ముర్మూ పేరును మొదట ప్రధాని ప్రతిపాదించగా.. ఆమె పేరును ప్రతిపాదిస్తూ 50 మంది ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు సంతకాలు చేశారు. ఎన్డీఏ ఎంపీలు, భాజపా రాష్ట్రాల సీఎంలు, మరో 50 మంది ఎంపీలు ఆమెను బలపరిచారు. వీరిలో వైకాపా తరఫున ఎంపీలు, విజయ్‌సాయి రెడ్డి, మిథున్ రెడ్డి కూడా ఉన్నారు. ముర్మూ అభ్యర్థిత్వం కోసం భాజపా నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను సిద్ధం చేసింది. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి రాజనాథ్ సింగ్, అమిత్ షా, భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా వాటిపై సంతకాలు పెట్టారు. ఇక నామినేషన్ సమయంలో వీరితో పాటు భాజపా, ఎన్డీయే రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.

**యశ్వంత్ సిన్హాకు 'జడ్' భద్రత..**

విపక్షాల ఉమ్మడి అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు కేంద్రం 'జడ్' కేటగిరి భద్రతను కల్పించింది. సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆయనకు రక్షణగా ఉండనున్నారు.

ముర్మూకు ఇప్పటికే కేంద్రం జడ్ ప్లస్ భద్రతను కల్పిస్తోన్న సంగతి తెలిసిందే. ఇక, సిన్హా ఈ నెల 27 నామినేషన్ వేయనున్నట్లు తెలుస్తోంది. జులై 18న రాష్ట్రపతి ఎన్నిక జరగనుండగా.. జులై 21న ఫలితాలు వెలువడనున్నాయి.

# కీలక నిర్ణయాలకు ఆమోదం



తాడేపల్లి (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ భేటీ ముగిసింది. ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని కోనసీమ జిల్లాను అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా పేరు మార్పు చేస్తూ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. దాదాపు మూడు గంటలపాటు సాగిన ఈ భేటీలో కేబినెట్ అజెండాలోని దాదాపు 42 కీలక విషయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ ఆమోదించిన అంశాలివే.. ఈ నెల 27న అమలు చేయబోతోన్న అమ్మఒడి పథకానికి కేబినెట్ ఆమోదం, 43 లక్షల 96వేల 402 మంది తల్లుల ఖాతాల్లోకి అమ్మఒడి నిధులు, మరో 4 సంక్షేమ పథకాలకు కేబినెట్ ఆమోదం రాష్ట్రంలో రూ.15వేల కోట్లతో ఏర్పాటు కానున్న గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్‌కు కేబినెట్ ఆమోదం, జులైలో అమలు చేసే జగనన్న విద్యా కానుక, వాహన మిత్ర, కాపు నేస్తం పథకాలకు ఆమోదం, వైద్య శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ 3,530 ఉద్యోగాలు మెడికల్

తరువాయి 2లో..

### వాయుసేన అగ్నిపథ్ రిజిస్ట్రేషన్లు మొదలు..

దిల్లీ: వాయుసేనలో అగ్నిపథ్ కింద నియామకాల కోసం రిజిస్ట్రేషన్లు నేటి నుంచి మొదలయ్యాయి. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ

తరువాయి 2లో..

## వైకాపా రాష్ట్ర కార్యదర్శి రామరాజు టీడీపీలో చేరిక



అమరావతి (విజయభాను న్యూస్): తూర్పు గోదావరి జిల్లా రాజోలుకు చెందిన రుద్రరాజు వెంకట రామరాజు టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న రామరాజు ఆ పార్టీకి రాజీనామా చేసి, తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గొల్లపల్లి సూర్యారావు నేతృత్వంలో అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు.

## దళితుల ప్రాణాలంటే వైకాపాకు లెక్కలేదు...

### చంద్రబాబును కలిసిన సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు



అమరావతి: వైకాపా పాలకులకు దళితుల ప్రాణాలంటే లెక్కలేదని ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు సత్యనారాయణ, నూకరత్నం కన్నీటి పర్యంతమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం జరిపించే విచారణపై తమకు నమ్మకం లేదని, సీబీఐ విచారణ

తరువాయి 2లో..

## సీఎం వైఎస్ జగన్‌తో 'ఏటీసీ టైర్స్' ప్రతినిధుల భేటీ



**తాడేపల్లి,** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఏటీసీ టైర్స్ డైరెక్టర్ తోషియో పుజివారా, కంపెనీలు ప్రతినిధులు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్లాంట్ ప్రారంభోత్సవానికి హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరారు. విశాఖపట్నం అచ్యుతాపురం వద్ద ఏపీఐఐసీ కేటాయించిన భూమిలో ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ నూతన ప్లాంట్‌ను ఏర్పాటుచేసింది. ఆగస్టులో ఈ ప్లాంట్‌ను ప్రారంభించేందుకు

తరువాయి 2లో..

# పరిశ్రమల స్థాపనతోనే ఆర్థిక ప్రగతి

### ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లిఖార్జున ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామివేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. ఈనెల 23 వ తేదీ నాటికి సింగిల్‌డెస్క్ పోర్టల్‌లో 110 దరఖాస్తులు రాగా అందులో 92 దరఖాస్తులు నిర్దేశించిన గడువులోగా ఆమోదించామని, 3 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని, మిగిలిన 15 అప్లికేషన్లు పెండింగ్ లేకుండా చూడాలని పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి అధికారిని ఆదేశించారు. 25 పరిశ్రమలు దరఖాస్తులకు రూ.4.5 కోట్లు సబ్సిడీ గా మంజూరు చేయడమైనదని పేర్కొన్నారు. గాజువాక లో నిర్మిస్తున్న కార్మిక రాజ్య భీమా ఆసుపత్రి కి సంబంధించి అన్ని అనుమతులు సత్వరం మంజూరు చేయాలని జీవీఎంసీ, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

ఎస్.సి/యస్. టి ఔత్సాహికులకు గతంలో కేటాయించి తిరిగి తీసుకున్న ఐ లా భూములను తిరిగి పరిశీలించి వారికి అందజేయాలని అన్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న పరిశ్రమల పార్కులలో ఘన వ్యర్థాల నిర్వహణ పై తీసుకున్న చర్యల గూర్చి చర్చించారు. గాజువాక , ఆటోనగర్ నందు నీటి సరఫరాని జీవీఎంసీ ఇంజనీరింగ్ సిబ్బంది వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. APIIC కి సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈకార్యక్రమంలో జీవీఎమ్ సి కమిషనర్ లక్ష్మీషా, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రామలింగేశ్వరరాజు, ఏపీఐఐసీ జెడ్‌ఎం రంగయ్య, ఐలా చైర్మన్ రఘు, ఏపీ ట్రాన్స్‌కో, వ్యవసాయ, మత్స్య శాఖ, అగ్ని మాపక, టౌన్ ప్లానింగ్,, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గీతం ఎన్ఎస్ఎస్ వైద్యశిబిరం




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :
గీతం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక రాజుల తాళ్ళవలస గ్రామంలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిభిరాన్ని నిర్వహించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) గీతం వైద్య కళాశాల ఆస్పత్రి వైద్య నిపుణులు పాల్గొని స్థానిక ప్రజలకు సాధారణ వైద్య పరీక్షలతో పాటు కంటి, చెవి, ముక్కు, సుగర్ టెస్టలు, కీళ్ళ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిభిరాన్ని గీతం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ ప్రారంభించారు.

రాజుల తాళ్ళవలస గ్రామ అధ్యక్షులు సన్నిబాబు, గీతం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.సురేష్‌కుమార్, వలంటీర్లు పాల్గొన్నారు. దాదాపు 200 మందికి పైగా స్థానికులు ఈ ఉచిత వైద్య శిభిరానికి హజరయ్యారని పి.రాజశేఖర్ తెలిపారు.

# అక్కయ్యపాలెంలో గీతం ఉచిత వైద్యశిభిరం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :
గీతం దంత వైద్య కళాశాల మరియు ఆస్పత్రి ఆధ్వర్యలో శుక్రవారం స్థానిక అక్కయ్యపాలెంలోని ఉచిత దంత వైద్య శిభిరాన్ని 26వ వార్డు కార్పోరేటర్ డాక్టర్ ముక్కా శ్రావిణి, ఎమ్.కిషోర్‌కుమార్ ముఖ్యఅతిది. గా హజరై ప్రారంభించారు. ఈ ఉచిత దంత వైద్య శిభిరంలో దాదాపు 185 మందికి పైగా స్థానిక ప్రజలు పాల్గొని దంత పరీక్షలు చేయించుకున్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ బి.సునీల్‌కుమార్, డాక్టర్ నికితా రాని, డాక్టర్ బి.సన్ముూఖరావు, డాక్టర్ బి.బి.దివ్య, డాక్టర్ ఐ.ప్రవిలిక, డాక్టర్ టి.చెందన, డాక్టర్ ఆర్. భరత్, డాక్టర్ టి.అమూల్య తదితరులు పాల్గొన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి కో ఆర్డినేటర్‌గా కె.ముత్యాల నాయుడు, పి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణపై అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు

*- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ*





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పారిశుద్ధ్య నిర్వహణపై అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ స్పష్టం చేశారు. ఈ మేరకు జివిఎంసి 53వ వార్డు పరిధిలో అర్ కూడలి, శివనగర్, బాస్కర్ నగర్ తదితర ప్రాంతాలలో శుక్రవారం వార్డు కార్పోరేటర్ బర్కత్ అలీతో కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ పారిశుద్ధ్య పనుల నిర్వహణపై గృహ యజమానులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాలలో నిర్వహిస్తున్న దుకాణాల అవరణలో ప్లాస్టిక్ నిషేధం సంబంధించి రూపొందించిన గోడ పత్రికలు లేక పోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మరికొన్ని ప్రాంతాలలో వాహనాలకు మైక్ లు లేకపోవడాన్ని గుర్తించిన కమిషనర్ తక్షణమే ఆయా వాహనాలకు మైక్ లను మార్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. నివాసిత ప్రాంతాలలో చెత్త సేకరణకు సంబందించి ఆయా ఇళ్లకు ఏర్పాటు చేయవలసిన వాహనాల సమయం తెలిపే నమోదు చార్ట్ లేకపోవటంతో సచివాలయ సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో అలసత్వంగా ప్రవర్తిస్తే సచివాలయ సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని జివిఎంసి జోన్-5 కమిషనర్ మల్లయ్యనాయుడుని ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "క్లిన్ ఆంధ్రప్రదేశ్" కార్యక్రమంలో భాగంగా నగరంలో వార్డుల వారీగా పారిశుద్ధ్య పనులు మెరుగుపరిచేందుకు నిత్యం పారిశుధ్య స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ పనులకు సంబంధించి నేరుగా ప్రజల దగ్గర అభిప్రాయ సేకరణ చేపడుతున్నామన్నారు. అదే విధంగా ప్లాస్టిక్ నిషేధం పై పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా నిత్యం సచివాలయ సిబ్బందిని సమన్వయ పరుస్తూ ఎక్కడికక్కడ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలు స్పందిస్తున్నారని చాలా ప్రాంతాలలో ప్రజలు గుడ్డ సంచులను వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. అంతకుముందు వార్డులో పర్యటించిన కమిషనర్ ఆర్ బి కూడలి వద్ద నున్న హిందూ స్మశాన వాటిక, మర్రిపాలెం ప్రధాన రహదారి వద్దనున్న ముస్లిం బరియల్ గ్రౌండును పరిశీలించారు.

ఇటివలే వర్షాలకు స్మశాన వాటిక రక్షణగోడ కూలిపోయిందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. దీంతో స్పందించిన ఆయన త్వరితగతిన రక్షణ గోడ నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఏఎంఓహెచ్ డాక్టర్ రాజేష్, ఎగ్జిక్యుటివ్ ఇంజినీరు శ్రీనివాష్, జివిఎంసి సహయక టౌన్ ప్లానింగ్ అధికారిణి అరుణవల్లి, సచివాలయ సిబ్బంది, మలేరియా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై కమిషనర్ సమీక్ష



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్మార్ట్ సిటీ పనులలో భాగంగా సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్యాకేజి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో టాటా ప్రాజెక్ట్ చీఫ్ ఎగ్జక్యుటివ్ ఆఫీసర్ రామన్ కఫీల్ తో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ 1 - 2 పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులు ఎంతమేరకు ఎంత మేరకు అయ్యాయని, వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. చేపడుతున్న పనులలో నాణ్యత పాటించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో పర్యవేక్షక ఇంజినీరు వినయ్ కుమార్, కార్యనిర్వాహక ఇంజినీరు వెంకటేశ్వర రావు, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# స్థాయి సంఘంలోని పొందుపరచిన 18 అంశాలు ఆమోదం

*- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి*



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశంను శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయి సంఘ సమావేశం మందిరంలో జరిగింది. స్టాండింగ్ కమిటీ అంశాలలో మొత్తం 19 అంశాలు పొందుపరచగా, అందులో 18 అంశాలు ఆమోదం పొందాయని, ఒక అంశం వాయుదా పడినట్లు చైర్పర్సన్ తెలిపారని జివిఎంసి కార్యదర్శి పణీరాం తెలిపారు. ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్ సి. వాసుదేవ రెడ్డి, డి.సి. (రెవిన్యూ) పి. నల్లనయ్య, డిఇఓ శ్రీనివాస్, 2, 3, 4, 5, 7వ జోన్ల జోనల్ కమిషనర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# కీలక నిర్ణయాలకు ఆమోదం

కాలేజీలు, ఆస్పత్రుల లో భర్తీ కి ఆమోదం, 15 వేల కోట్ల పెట్టుబడి పెట్టె ఆదాని గ్రీన్ ఎనర్జి ప్రాజెక్ట్ కు ఆమోదం, దేవాలయాల కౌలు భూములు పరిరక్షణ చర్యలపై కేబినెట్ ఆమోదం, వంశధార ప్రాజెక్ట్ నిర్వాసితులకు రూ.216 కోట్లు మంజూరుకు ఆమోదం, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి సురేఖకు గ్రూప్-1 డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం, జగనన్న ఎంఐజీ లే అవుట్ల అభివృద్ధి పాలసీకి కేబినెట్ ఆమోదం, మెడికల్ కాలేజీలు, ఆస్పత్రుల్లో 3,530 ఉద్యోగాల భర్తీకి ఆమోదం, సంక్షేమ కేలండర్‌కు మంత్రి మండలి ఆమోదం, ఆక్వాసాగు సబ్సిడీ 10 ఎకరాలు ఉన్నవారికి సైతం వర్తింపు, పాత జిల్లాల జడ్పీ ఛైర్మన్ల కొనసాగింపునకు ఆమోదం, సత్యసాయి జిల్లాలో 2వ పట్టణ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు

# వాయుసేన అగ్నిపథ్ రిజిస్ట్రేషన్లు మొదలు..

రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జులై 5వ తేదీన ముగు స్తుంది. అగ్నిపథ్‌కు అవసరమైన నిబంధనలు అభ్యర్థులు పాటించాలి. అభ్యర్థులు దరఖాస్తు, జతచేసిన స్కాన్ కాపీలను తమ వద్ద ఉంచుకోవాలని అధికారులు సూచిం చారు. అగ్నివీర్ తొలి బ్యాచును 2022 డిసెంబర్ 11 నాటికి ప్రకటించనున్నారు.

సాయుధ బలగాల్లో నియామకాల కోసం కొత్తగా ప్రకటించిన అగ్నిపథ్ పథకంపై ఆందోళనలు చెలరేగుతున్నాయి. కానీ, దీనిని వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని త్రివిధ దళాలు స్పష్టం చేశాయి.

ఇప్పటికే ఆర్మీలో అగ్నివీరుల నియామకాల కోసం భారత సైన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. జులై నుంచి దీని రిజిస్ట్రేషన్లు ప్రారంభమవు తాయని పేర్కొంది. అయితే, నాలుగేళ్ల తర్వాత బయటకు వచ్చే అగ్నివీరులకు రక్షణ శాఖ, కేంద్ర సాయుధ బలగాల నియామ కాల్లోనూ 10 శాతం చొప్పున రిజర్వేషన్లు కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే.

## సీఎం వైఎస్ జగన్‌తో
# 'ఏటీసీ టైర్స్' ప్రతినిధుల భేటీ

సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఏటీసీ టైర్స్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి సీఎం వైఎస్ జగన్‌ను కంపెనీ డైరెక్టర్, ప్రతినిధులు ఆహ్వానించారు. ప్లాంట్ నిర్మాణం, ఉత్పత్తులు, ఉద్యోగాలకు సంబంధించి సీఎం వైఎస్ జగన్‌కు వివరించారు.

ఏటీసీ ది యోకోహామా రబ్బర్ కో. లిమిటెడ్, జపాన్‌కు పూర్తిగా అనుబంధ సంస్థ. ఏటీసీ, ఏటీసీ అనుబంధ కంపెనీలు సంయుక్తంగా అలయెన్స్ టైర్ గ్రూప్ (ఏటీజీ)గా ఏర్పడ్డాయి. ఆఫ్ హైవే టైర్ల (ఓహెచ్‌టీ) వ్యాపారంలో ప్రపంచంలో ఏటీజీ ప్రముఖంగా పేరొందింది. 6 ఖండాల్లోని 120 దేశాలలో ఏటీజీ వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఏటీసీ భారతదేశంలో రెండు తయారీ ప్లాంట్లను కలిగి ఉంది. ఇందులో ఒకటి తిరునెల్వేలి (తమిళనాడు), మరొకటి దహేజ్ (గుజరాత్).

విశాఖపట్నం అచ్యుతాపురం వద్ద రూ. 1,750 కోట్లతో ఈ సంస్థ ప్లాంట్ ఏర్పాటు చేసింది. ప్రారంభంలో రోజుకు 135 మెట్రిక్ టన్నుల ప్రొడక్షన్ కెపాసిటీ, 2 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. అచ్యుతాపురం ప్లాంట్‌లో చిన్న టైర్లు (ఏఎఫ్‌సీ సెగ్మెంట్), పెద్ద బయాస్ టైర్లు (అగ్రి మరియు కాన్స్), రేడియల్ టైర్లు (అగ్రి), రేడియల్ (ఓటీఆర్), బయాస్ టైర్, ఓటీఆర్ టైర్లు, ఫారెస్ట్రీ టైర్లు, సాలిడ్ టైర్లు వంటి ఉత్పత్తులు జరుగనున్నాయి.

ఈ సమావేశంలో పరిశ్రమలు, పెట్టుబడులు, వాణిజ్యశాఖ మంత్రి గుడివాడ అమరనాథ్, ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ ప్రహ్లాద్ రెడ్డి, అంబరీష్ ఆర్ షిండే, పీఆర్ హెడ్ వైవీ. కృష్ణంరాజు, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన గుమ్మళ్ళ, సీఎంవో అధికారులు పాల్గొన్నారు.

# దళితుల ప్రాణాలంటే వైకాపాకు లెక్కలేదు...

జరిపించాలని కోరుతున్నామన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబుని కలిసిన సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు... ఎమ్మెల్సీ అనంతబాబు తమ కుమారుడిని అన్యాయంగా చంపేశాడని బోరున విలపించారు. తమ కుమారుడి హత్య కేసులో పోలీసుల ద్వారా న్యాయం జరగలేదని వాపోయారు. నిందితుడు అనంతబాబుని కేసు నుంచి తప్పించేందుకు పోలీసులు యత్నిస్తున్నారని ఆరోపించారు. సీబీఐ విచారణ జరిపించాలనే తమ డిమాండ్‌ను పట్టించుకోవట్లేదన్నారు. రూ.5లక్షలు ఆర్థిక సాయం చేయటంతో పాటు అన్ని విధాలా అండగా ఉంటానని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. సీబీఐ విచారణ జరిపించేలా తనవంతు ఒత్తిడి తీసుకొస్తామని చంద్రబాబు చెప్పారని వెల్లడించారు.

# జులై 1 నుండి తపాలా శాఖ ఆద్వర్యంలో ధాయ్ అఖర్

*- పోస్టల్ సూపరింటెండెంట్ ఎ.కాంతారావు -*

శ్రీకాకుళం, : భారత తపాలా శాఖ ఆద్వర్యంలో జూలై 1 నుండి అక్టోబర్ 31 వరకు "ధాయ్ అఖర్" పేరిట "విజన్ ఫర్ ఇండియా 2047" అనే అంశంపై జాతీయ స్థాయి లెటర్ రైటింగ్ కాంపిటిషన్ ను నిర్వహి స్తున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ ఎ.కాంతారావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. ఈ కాంపిటీషన్ లో పాల్గొనువారు తమ ఉత్తరములను ఇంగ్లీష్/తెలుగు/హిందీ భాషలలో రాయవచ్చని అన్నారు. వాటిని "సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, శ్రీకాకుళం డివిజన్, శ్రీకాకుళం - 532 001 నకు అక్టోబర్ 31లోగా పంపాలని కోరారు. అభ్యర్థులు పంపే ఉత్తరములపై " ఎంట్రీ ఫర్ దాయ్ అఖర్ 22-23"అని వ్రాయవలెనని ఆ ప్రకటనలో తెలిపారు. ఎన్వలప్స్ పంపేవారు రిజిస్టర్డ్ లేదా స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించాల్సి ఉంటుందని అన్నారు.ఈ కాంపిటిషన్ రాష్ట్రీయ మరియు జాతీయ స్థాయిలో నిర్వహించ బడుతుందని,రాష్ట్రస్థాయిలో గెలుపొందిన ప్రథమ విజేతకు రూ25వేలు, ద్వితీయ విజేతకు రూ.10వేలు, తృతీయ విజేతకు రూ.5వేలు నగదు బహుమతిని అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి విజేతకు రూ.50వేలు, ద్వితీయ విజేతకు రూ25వేలు, తృతీయ విజేతకు రూ.10వేలు నగదును అందజేయబడుతుందని స్పష్టం చేశారు. పోటీలో పాల్గొనే అభ్యర్థులు తమ ఉత్తరములను అక్టోబర్ 31లోగా పంపించాలని, ఆ తదుపరి వచ్చిన ఉత్తరములు స్వీకరించబడవని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.ఆసక్తి గలవారు దగ్గరలోని పోస్టాఫీసును సంప్రదించ వచ్చుని, అదనపు సమాచారం కొరకు www.appost.in వెబ్ సైట్ ను పరిశీలించుకోవచ్చని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# మద్యం సీసాలు ధ్వంసం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : విజయభాను న్యూస్ విశాఖపట్నం ఎస్ ఈ బి డిప్యూటీ కమిషనర్ వారి ఆదేశాల మేరకు జాయింట్ డైరెక్టర్ బి. శ్రీనివాస రావు మరియు ఎన్ ఫోర్స్ మెంట్ సూపర్ రెండెంట్ బి శ్రీనాధుడు పర్య వెక్షణ లో భీమిలీ ఎస్ ఈ బి స్టేషన్ పరిధిలో పన్నెండు కేసులలో పట్టు బడిన ఇతర రాష్ట్రాల మద్యం సుమారు 12 696 మద్యం సీసాలని శుక్రవారం భీమిలీ పరిధిలో ఉన్న కుమ్మరి పాలెం లో గల ఖాళీ లే అవుట్ లో ఉన్నత అధి కారులు సమక్షంలో ప్రొకలైన్ తో ద్వంసం చేశారు.

ఈ కార్య క్రమంలో....

భీమిలీ ఎక్సేంజ్ సి ఐ రామకృష్ణ . ఎస్ ఐ పద్మావతి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ కార్యదర్శి

## సునీల్ దేవదర్‌లకు ఘన స్వాగతం



గాజువాక (విజయభాను న్యూస్): బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ ,జాతీయ కార్యదర్శి మరియు రాష్ట వ్యవహారాల సహఇంచార్జ్ సునీల్ దియోదర్ రాజ్యసభ ఎంపి సియం రమేష్ జాతీయ కార్యవర్గ సభ్యులు సత్యకుమార్ లకు విశాఖ విమానాశ్రయంలో బీజేపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు,బాలరాజేశ్వరరావు,సుహాసినీఆనంద్,గూటూరు శంకరరావు ,రోహిణి,పుష్పలత,నాగేశ్వరరావు ,స్వామినాయుడు తదితరులు ఘన స్వాగతం పలికారు. విశాఖపట్నంలో జరిగే బీజేపి కోర్ కమిటీ సమావేశంలో పాల్గొంటారని జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర చెప్పారు.

# నేడు వైసీపీ కమిటీల సమావేశాన్ని జయప్రదం చేయండి

## నాయకులు, కార్యకర్తలకు చిన్నారావు పిలుపు



పరవాడ (విజయభాను న్యూస్) : నేడు ఉదయం 10:00 గంటలకు పరవాడ మండల పార్టీ కార్యాలయంలో పరవాడ మండల వై.సి.పి మండల కమిటీ లు, గ్రామ కమిటీ లు గురించి మరియు తేదీ 29-06-2022 బుధవారం వేపగుంట దరి మీనాక్షి కన్వెన్షన్ లో జరగబోవు పెందుర్తి నియోజకవర్గ ప్లీనరీ మరియు అనకాపల్లి జిల్లా ప్లీనరీ సమావేశాలు గురించి చర్చించడానికి పరవాడ మండల వై.సి.పి పార్టీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తదిన ఆనంతరం పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు గారి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కటింగ్ ఏర్పాటు చేయడం జరిగుతుంది అని మండల వైసిపి అద్యక్షులు బొద్దపు చిన్నారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధులు గాపెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ , పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు ,పరవాడ జడ్పీటీసీ పి.ఎస్ రాజు , వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు హాజరు అవుతారు అని తెలిపారు.. కావున పరవాడ మండలం లో గల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు విధిగా హజరుకాగలరు అని ఈసందర్భంగా చిన్నారావు కోరారు.

# జాగృతి సంస్థ ద్వారా

# గ్రామీణ ప్రజలకు ఆర్థిక రుణాలు మంజూరు

## నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు






సబ్బవరం(విజయభాను న్యూస్) : జాగృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా గ్రామీణ ప్రజలు ఆర్థిక ఋణాలు పొందుచున్నారని నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు అన్నారు.గ్రామీణ పేదలకు చేయూత నివ్వడంలో జాగృతి సంస్థ అభివృద్ధి పదంలో పయనిస్తుందన్నారు.జాగృతి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం అధ్యక్షులు కోట్ని అమ్మతల్లి నాయుడు అధ్యక్షతన జరిగిన 27వ ప్రాతినిధ్య మహాసభ కు ఆయన ముఖ్యఅతిథి గా విచ్చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జాగృతి సంస్థ సేవలను కొనియాడారు. అంతకు ముందు జాగృతి సంస్థ ఎం. డి., కె. సుజాత మాట్లాడుతూ తమ సంస్థ దినదినాభివృద్ధి చెందుతూ అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 148 గ్రామాల్లో 278 కేంద్రాల్లో 21 వేల మంది సభ్యత్వాన్ని నమోదు చేసిందన్నారు. 28.68కోట్లు టర్నోవర్ చేయగా 4414మంది సభ్యులకు 23. 52 కోట్లు రూపాయలు ఋణాలు మంజూరు చేసిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 15. 14లక్షల రూపాయలు లాభాలు ఆర్జించిందన్నారు. అంతకుముందు విశిష్ట అతిధి గా విచ్చేసిన ఎస్. విజయ్ కుమార్ చేతుల మీదుగా సంస్థ వ్యవస్థాపకులు కందర్ప రామకృష్ణ విగ్రహావిష్కరణ చేసారు.సంస్థ సి ఈ ఓ, కె. ఎల్. ఎన్. మౌక్తిక వార్షిక నివేదికలోని ముఖ్య%శీ%సాలను చదివి వినిపించారు.

అనంతరం జరిగిన పాలక వర్గ ఎన్నికలో సంస్థ అధ్యక్షులుగా కోట్ని అమ్మతల్లి నాయుడు, ఉపాధ్యక్షులుగా కాపుశెట్టి రమణమ్మ, ఎం. డి. గా కె. సుజాత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పూర్వపు వైస్ ఛాన్సలర్ ముద్రు ముత్యాల నాయుడు, ఆడిటర్ వడ్లమాని సుధాకర్ సంస్థ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూడిమడక ఉప్పుటేరులో చేపలు మృత్యుఘోష

## ¯ పరిశ్రమల రసాయన వ్యర్థాలవలనే చేపలు మృతి

## - టీడీపీ నాయకులు మేరుగు బాపునాయుడు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పూడిమడక ఉప్పుటేరులో పరిశ్రమల రసాయన వ్యర్దాలవలనే చేపలు మృతి చెందాయని టీడీపి సీనియర్ నాయకులు మేరుగు బాపునాయుడు ఆరోపించారు. పూడిమడక గ్రామంలో కడపాలెం వద్ద ఉప్పుటేరులో భారీగా చేపలు చనిపోవడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు మేరుగు బాపునాయుడు మత్స్యకారులతో కలిసి ఉప్పుటేరు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలల కిందట ఇలాగే పరిశ్రమల వ్యర్థాల కారణంగా భారీగా చేపలు మృతి చెందడంతో ఆర్డీవో, ఏపీఐఐసి జెడ్ఎం ,తహసీల్దార్ కు నష్ట నివారణ చర్యలు చేపట్టాలని వినతి పత్రాలు అందిం చామన్నారు. మరల చేపలు మృత్యవాత పడటం బాధాకరమన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు గాని మత్స్య సంపద నాశనం అయిపోయిన తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఏపీఐఐసీ పైపు లైన్ లేదా బ్రాండక్స్ పైపులైను లీకేజి వలన చేపలు మృతి చెంది ఉంటాయని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు కంపెనీల యాజమాన్యాలు స్పందించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో మత్స్యకారు లందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి కార్యాచరణ రూపొందించి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో...

అనకాపల్లి జిల్లా టియన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నామల్ల కొండబాబు, మేరుగు మహేష్, మైలపల్లి మసేన్ రావు, యజ్జల శ్రీరామ్, ఎరిపల్లి కోదండరావు ,మేరుగు తాతాజీ, యజ్జల రమణ, మేరుగు ఈశ్వరరావు ,కోవిరి బంగారయ్య , మళ్లీ పోలయ్య , యజ్జల బిడిబాబు , సూరాడ నూకరాజు , ధోనీ అచ్చియ్య తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ శివసాయి 12వ సినీ సంగీత విభావరి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శ్రీ శివ సాయి సినీ సంగీత విభావరి స్థానిక పబ్లిక్ లైబ్రరీలో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. పల్లెకు పోదాం పారును చూద్దాం చలో చలో... అంటూ మూడు గంటల పాటు సినీ సంగీత గీతాలను ఆలపించి అలరించారు. రాధా రాణి వ్యాఖ్యానంలో ఆత్మీయ అతిథిగా డాక్టర్ మురళీధర్ గౌరవ అతిథిగా సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి అతిథులుగా రాజేంద్ర ప్రసాద్, ప్రభాకర్, నాంచారయ్య తదితరులు హాజరయ్యారు. సంస్థ అధ్యక్షులు వీఎం. గోపాలరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. గాయనీ గాయకులు బి.వి.బంగారాజు, గోపాల్ రావు, శ్యాంసుందర్, మహమ్మద్ ఖాన్, సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, మధు, హారిక తదితరులు పాల్గొన్నారు.

# ఎంపియుపి పాఠశాల అదనపు తరగతి గదులకు

# సర్పంచ్ సోమెలరూతు శంఖుస్థాపన



అనంతగిరి (విజయభాను న్యూస్) అనంతగిరి పంచాయతీ లో ఎం పియుపి స్కూల్ అదనపు తరగతి గదులు ఐటిడిఎ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి 24 లక్షలు మంజూరయ్యాయి స్థానిక సర్పంచ్ సో మేల రూతు కొబ్బరికాయ కొట్టి శంకు స్థాపన చేశారు వారు మాట్లాడుతూ ఎంపీపీ స్కూల్ లో సుమారు 180 మంది పిల్లలు చదువుకుంటున్నారు వీరికి రూమ్స్ లేక కొంత మంది ఇబ్బంది పడుతున్నారు అందుకే అదనపు గదుల నిమిత్తం ఐటీడీఏ ద్వారా డబ్బులు మంజూరయ్యా యన్నారు ఈ కార్యక్రమంలో లో పి అర్జున్ వైస్ ప్రెసిడెంట్ జర్నీ సుబ్బారావు వార్డు మెంబర్, స్థానిక హెచ్ఎం సిఆర్పి రామకృష్ణ, పంచా యతీ కార్యదర్శి జోగారావు, పంచా యతీ డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, అలాగే స్కూల్ కమిటీ పాల్గొన్నారు.

## ఏఐసిసి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితుడి గా

## డాక్టర్ టి.సుబ్బిరామిరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పాచిపెంట శాంతకుమారి



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి నియోజకవర్గం : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటన విడుదల చేసిన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.అరకు పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జ మరియుఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్టీసెల్ ఇన్చార్జ్ ప్రాచిపెంట శాంతకుమారి పత్రికా ప్రతినిధులతో శాంతకుమారి మాట్లాడుతూ. లిడాక్టర్ కళాబంధు తిక్కవరపు.సుబ్బిరామిరెడ్డి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.రెండు తెలుగు రాష్ట్రాలకు సుపరిచితుడు కాంగ్రెస్ పార్టీలో చాలా కాలం నుండి ప్రజలకుపలు మంచి సేవలందిస్తూ రెండు సార్లు విశాఖపట్నం నుండి లోక్ సభ సభ్యుడిగా రాజ్యసభ సభ్యుడిగా కేంద్రమంత్రిగా, పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా ,టీటీడీ చైర్మన్ గా కూడా పనిచేశారు ఉమ్మడి రాష్ట్ర పిసిసి కమిటీ లో ట్రెజరర్. తో పాటు అనేక పదవులు చేపట్టారు ప్రస్తుతము డాక్టర్ సుబ్బిరామిరెడ్డి కి ఏఐసీసీ కేంద్ర కమిటీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ లో కీలక పదవి శాశ్వత ఆహ్వానితుడిగా నియ మించడం పట్ల అరకు నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ నుండి . ప్రత్యేకంగా హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నాము.కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసే వారికే పదవులు తనంతట తానే వస్తాయి అని శాంతకుమారి తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

### పెనుసవాలుగా పర్యావరణం

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్నప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

# 14వ వార్డులో ఇళ్ళపట్టాలు పంపిణీ చేసిన కెకె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్): నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో బాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల 14వా వార్డులో లబ్ధిదారులకు కార్పొరేటర్ కశారి అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.సీతమ్మధార తమిళ్ కళ్యాణ మండపం లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గోని పలువురి లబ్ధిదారులకు ఇళ్ళపట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇల్లు కావాలంటే కాల్లు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వుండేదని కానీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అర్హత గల ప్రతి అక్క చెల్లెమ్మలకు ఇల్లు అందించాలని సదుద్దేశంతో నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు అనే పథకం ఏర్పాటు చేసి తద్వారా అర్హత గల ప్రతి అక్కచెల్లమ్మకి వెళ్లి ఇళ్ళ పట్టాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ జిలానీ,ఏపీడీ దుర్గాప్రసాద్, వైఎస్సార్సీపీ నాయకులు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నూకరాజు, బల్ల శ్రీనివాస్,కోడూరు సత్యనారాయణ, మధులత,రాజకుమారి, నవీన్,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు తదితరులుపాల్గోన్నారు.

## కెకె రాజు ని కలిసిన సచివాలయం ఫెడరేషన్ ప్రతినిధులు



సీతమ్మధార (విజయభాను న్యూస్): విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు ని గ్రామ,వార్డ్ సచివాల ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బివి అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా ఈ పవన్ కుమార్ లతో పాటు కార్యవర్గ సభ్యులను ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులగా ఉన్న కే కే రాజు చేతుల మీదగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి వి కిరణ్ కుమార్, జిల్లా ప్రెసిడెంట్ పిజే గణేష్ కుమార్ , ఫెడరేషన్ ప్రతినిధులు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బ్యాంకులు రుణాలు ఇవ్వకూడదనే.. ఏపీని శ్రీలంకతో పోలుస్తున్నారు

### మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

అమరావతి: ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా ప్రతిపక్ష తెదేపా బులిటెన్ ఇవ్వటం శోచనీయమని ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక అంశాల్లో అనుభవజ్ఞుడైన యనమల ప్రజలకు తప్పుడు సమాచారం ఎలా ఇస్తారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ బాగుందని కాగ్ చెప్పిందన్నారు. దేశంలోనే ఆర్థిక నిర్వహణ చేస్తున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రభాగాన ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుత ఏడాదికి 2.10 శాతం మాత్రమే ద్రవ్యలోటు ఉందని తెలిపారు. ఏపీ ప్రతిష్టను దిగజార్చేలా, బ్యాంకులు రుణాలు ఇవ్వకూడదనే తెదేపా దుష్ప్రచారం చేస్తోందని బుగ్గన మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో 19.50శాతం మేర అప్పులు పెరిగితే వైకాపా ప్రభుత్వ హయాంలో 15.5శాతం మాత్రమే అప్పులు పెరిగాయని పేర్కొన్నారు. ప్రతి దానికీ ఏపీని శ్రీలంకతో పోలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీబీటీ కింద రూ.1.40లక్షల కోట్లు పేదలకు చేర్చామని స్పష్టం చేశారు. నాన్ డీబీటీ ద్వారా రూ.44వేల కోట్లు లబ్ధిదారులకు చేరిందన్నారు. నెట్ బారోయింగ్ సీలింగ్ విషయంలో రుణ పరిమితిని పెంచుకోడానికే కేంద్రానికి విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఎగుమతులు, పరిశ్రమలు, పథకాలు, పన్నుల వసూళ్లలో గతంతో పోలిస్తే ఏపీ అత్యున్నత స్థానంలో ఉందన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చే విషయంలో ఆలస్యమైన మాట వాస్తవమన్న బుగ్గన జీతాల విషయంలో జాప్యం జరగలేదని తెలిపారు.

## కవి సమయం

### ప్రకృతే తొలి గురువు

రాలే ఆకు జీవితం అశాశ్వతమని
వికసించే పువ్వు ఒక్క రోజైనా గౌరవంగా బ్రతకమని
అలుపెరుగక కష్టపడుతూ
త్యాగ బుద్ధి అలవరచుకోమని
ఒక తేనెటీగ
వర్షించే మేఘం చెడును గ్రహించి
మంచిని పదిమందికీ పంచమని
కరిగిపోయే కొవ్వొత్తి
తుది శ్వాస వరకు వెలుగును అందించమని
జల జలా పారే సెలయేరు
కష్ట సుఖాలలో నిశ్చల తత్వాన్ని
ఒక మహావృక్షం
తోటివారికి నీడతో పాటు
నిస్వార్ధంగా పండ్లను ఇవ్వమని
కష్టాలనే రాళ్ళ దెబ్బలు తగిలినా
చలించక ఓర్చుకోమని
ఆకాశంలోని జాబిల్లి
ఎదుటివారిలో సంతోషం నింపమని
అశాశ్వతమైనా ఉజ్వలంగా
మెరవాలని మెరుపు
మనకు నిరంతరం జీవిత సత్యాలను
బోధిస్తునే వున్నాయి..

సి ప్రతాప్
ఫ్లాట్ నెంబర్ : 102, శుభ రెసిడెన్సీ
రైల్వే న్యూకోలనీ
విశాఖపట్నం - 530018
మొబైల్ నెంబరు : 98660 71785

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : ద్వాదశి పూర్తి (24-0); పునర్వసు మ.3.36; వ.రా.12.08ల 1.50.

శుక్రవారం 03-09-2021

a **మేషం** : పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదా వకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు.

b **వృషభం** : కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు.

c **మిథునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొంటారు.

d **కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి.

e **సింహం** :విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవుతుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనించండి.

f **కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవుతుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం.

g **తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి.

h **వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు.

i **ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు.




# లక్ష్మీదేవిని పూజిస్తే.. శుక్రగ్రహ దోషాలు తొలగిపోతాయట!

జీవితంలో కొన్ని సమస్యలకు పరిష్కారాలు వేరే కావచ్చు. అయితే మరికొన్ని సమస్యలకు అవసరాలకు డబ్బే ప్రధానం. ధనానికి ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు, దారిద్ర్యంతో కష్టాలు అనుభవిస్తుంటే.. ఇక ఆలోచించకుండా శుక్రవారం మహాలక్ష్మీదేవిని పూజించాల్సిందే.

ఆ తల్లి కటాక్షం కావాలంటే అంకితభావంతో కూడిన పూజాభిషేకాలు జరపవలసి వుంటుంది. శుక్రవారం రోజున భక్తిశ్రద్ధలతో సేవించవలసి వుంటుంది.

అందువలన అమ్మవారు ప్రీతి చెందుతుందనీ, ఫలితంగా దారిద్ర్యం తొలగి పోయి సంపదలు ప్రసాదించబడతాయని పురోహితులు అంటున్నారు. అంతేకాదు అమ్మవారిని అర్చించడం వలన శుక్ర గ్రహ సంబంధమైన దోషాలు కూడా తొలగిపోతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు




చెబుతున్నాయి.

అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తికాకపోవడం, అవమానాలు ఎదురుకావడం, అనారోగ్యం వంటివి శుక్రగ్రహ దోషంతో ఏర్పడుతాయి. అందుచేత శుక్రగ్రహ దోషాలను తొలగించుకోవాలంటే..

లక్ష్మీపూజ తప్పనిసరి అని పండితులు అంటున్నారు. అందుచేత శుక్రవారం రోజున ఉపవాస దీక్షను చేపట్టి, అమ్మవారి ఆలయంలో...

ప్రదక్షిణలు చేయడం వలన ... పూజాభిషేకాలు జరపించడం వలన ఆశించిన ఫలితం లభిస్తుందని వారు సూచిస్తున్నారు.



# ములియగుడ అంగన్ వాడీ ఆయా ఉద్యోగం స్థానికులకే ఇవ్వాలి

## అంతవరకు మాపిల్లలను అంగన్వాడీ సెంటర్ కు పంపించం




అనంతగిరి (విజయభాను, న్యూస్) అనంతగిరి.. టోకురు పంచాయతీ ములియగుడ గ్రామంలో అంగన్వాడీ ఆయా పోస్టు పై అందిన ఫిర్యాదు మేరకు పాడేరు ఐటిడిఎ పిఓ ఆదేశాలతో అనంతగిరి ఇన్ చార్జ్ సీడీ పీవో జేటిఎం జ్యోతి స్థానిక సర్పంచ్ కిల్లో మోస్య సమక్షంలో విచారణ చేపట్టారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామానికి మంజూరైన ఆయా పోస్టు స్థానికే తరులకు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు భూర్జ బారికి శశి ప్రియ కు ఇచ్చిన ఆయా ఉద్యోగం రద్దు చేసి రీ నోటిఫికేషన్ ఇచ్చి మా గ్రామానికి చెందిన వారికి ఆయా పోస్టు ఇచ్చే వరకు తమ పిల్లలను అంగన్వాడీ సెంటర్ కి పంపించమని ముక్తకంఠంతో తెలిపారు సీడీ పీవో జ్యోతి మాట్లాడుతూ మీరు చెప్పిన విషయాలు పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు గ్రామస్తులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శ్యామల వార్డు మెంబరు కొర్రా పార్వతి గ్రామస్తులు సోమెల ఆనంద్ గర్రం ప్రవీన్ అంగన్వాడీ కార్యకర్త నరాజీ కన్యా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పివిటీజిలకు వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమి లేదు

## బాదుడే బాదుడు కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు కిడారి శ్రావణ్ కుమార్




అరకులోయ నియోజకవర్గం (విజయభాను న్యూస్) : ముంచింగిపుట్టు మండలం బంగారుమెట్ట పంచాయితీ సర్భపుట్టు గ్రామంలో మాజీ మంత్రివర్యులు కిడారి శ్రవణ్ కుమార్ గారు పర్యటించారు ఈ సందర్భంగా మండల నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం మాజీ మంత్రివర్యులు కిడారి శ్రావణ్ కుమార్ మాటాడుతూ గత టీడీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పివిటిజి సోదరులకు అన్ని రకాలుగా ఆదుకున్నారని అన్నారు పీవీటీజి సోదరులకు మేకలు,కోళ్లు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఉచితంగా సీట్లు ఇచ్చి చదివించారు అదే విధంగా ఎన్టీఆర్ గృహాలు ఇచ్చిన ఘనత టీడీపీదేనని వైసీపీ ప్రభుత్వం వచ్చి మూడేళ్లు అయినప్పటి పీవీటీజి సోదరులకు ఏమి చేసింది లేదని పివిటిజి గ్రామాలలో అభివృద్ధి శూన్యమని పీవీటీజి గ్రామాలకు ఏమి అభివృద్ధి చేసారో చెప్పాలని మళ్ళీ టీడీపీ అధికారంలో వస్తేనే మారుమూల గ్రామాలు అభివృద్ధి జరుగుతాయాని ప్రజలు ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతున్నారని రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడం ఖాయమని ప్రభుత్వం ఇష్టరాజ్యంగా పెంచిన ధరలపై పోరాటం చేయాలని ప్రజలకు మాజీ మంత్రివర్యులు కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు సర్భపుట్టు గ్రామంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో వర్షం వస్తున్నప్పటికి పెద్ద ఎత్తున పెంచిన వంట నూనె పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావసర ధరలు తగ్గించాలని జోరు వానలో కూడ లెక్క చేయకుండా నినాదలు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరి తిరుపతి రావు, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరి శాస్త్రిబాబు,మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్,మండల ఉపాధ్యక్షుడు ఎస్ బాబ్జీ,దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,అరుకు పార్లమెంట్ ఐటీడీపి అద్యక్షుడు కుడా వెంకటరావు,మండల ఉపాధ్యక్షుడు ఎస్ బాబ్జి,కొర్ర మత్యరాజు,మాజీ ఎంపీటీసీ కిల్లో మత్యరాజు,మండల ఐటీడీపి నాయకులు మజ్జి చిన్ని బాబు, మండి ప్రభాకర్,టీడిపి సీనియర్ నాయకులు కిల్లో సుందరావు, వంతల జానకిరావు,అరకు నియోజకవర్గ ఐటీడీపి కో కన్వీనర్ ఉబ్బేటి శివ సాగర్ గ్రామస్తులు వంతల రమణ,పాంగి కామేశ్వరావు వీర్రాజు, కోటేశ్వరరావు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వనదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శు క్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వ హించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల, మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను చిట్టెం.వాసు, చిట్టెం. నగేష్, కూచిబట్ల. ప్రసాద్ మరియు వేద పండితులు, అర్చకులు నిర్వహించారు.ఈ కార్య క్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

# గీతం విద్యార్థులకు ప్రతిభాపురష్కారాలు


## అట్టహాసంగా అవార్డుల ప్రధానోత్సవం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :క్రీడలు, సేవాకార్యక్రమాలు, నూతన ఆవిష్కరణలు, పుస్తక రచనలతో పాటు జాతీయస్థాయి పోటీలలో ప్రతిభను కనబరిచిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులను మరింతగా ప్రోత్సహించడానికి గీతం స్టూడెంట్ లైఫ్ మరియు క్రీడా విభాగం సయుక్తంగా శుక్రవారం గీతం ప్రతిభా పురష్కార దినోత్సవాన్ని (అవార్డ్ సెలబ్రేటింగ్ ఫర్ ఎక్సలెన్స్-2022) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, కేంపస్ లైఫ్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలలో చురుకుగా పాల్గోనాలని సూచించారు. కెరీర్ ప్లానింగ్ వంటి అంశాలతోపాటు విద్యార్థులను క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. గీతం క్రీడల విభాగం డైరక్టర్ అరుణ్ కార్తీక్, స్టూడెంట్ లైఫ్ సహయి డైరక్టర్ మనాలి భట్టాచార్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాశ్చ్యాత్య, సంగీతం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలుతో ఆకట్టుకున్నారు.

# భీమిలీ సబ్ రిజిస్ట్రార్ గా

## తులసీ దాస్



భీమునిపట్నం (విజయభాను న్యూస్ ): భీమిలీ సబ్ రిజిస్ట్రార్ గా వెలమల. తులసీదాస్ బాధ్యతల స్వీకరించారు. ఈయన ఇచ్ఛా పురం నుండి భీమిలి బదిలీ పై వచ్చారు. ఇక్కడ సబ్ రిజిస్ట్రార్ గా విధులు నిర్వహించిన కె రవి కుమార్ శ్రీకాకుళం జిల్లా టెక్కలి కి బదిలీ అయ్యారు.

# భీమిలీ సిఐ గా

## కె.లక్ష్మణ మూర్తి



భీమునిపట్నం (విజయ భాను న్యూస్) స్థానిక పోలీస్ స్టేషన్. సి ఐ. గా కొండపల్లి. లక్ష్మణ మూర్తి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన సి ఐ వెంకట రమణ విశాఖ పట్నం విఆర్ కి వెళ్ళారు.

# క్షయపై అవగాహన ర్యాలీ కార్యక్రమం



పాయకరావుపేట (విజయభాను న్యూస్) : పాయకరావుపేట రూరల్ మండలం శ్రీరాంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామ సచివాలయాలు ప్రతి నెల 24వ తేదీ పురస్కరించుకొని క్షయపై అవగాహన సదస్సులు, అవగాహన ర్యాలీలు నిర్వహించామని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ఎం.పి.హెచ్. ఇ.ఒ అర్.జె.బాలాజీ సింగ్ పర్యవేక్షణలో హెల్త్ సూపర్వైజర్ డి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ నీ ఉద్దేశించి మలేరియా ఇంఛార్జి నోడల్ అధికారి పి.ఎన్.వి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం లక్షణాలుగా ఉంటాయి. వీటిలో కొన్ని గాని, అన్ని గాని ఉంటే తక్షణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దర్శించి వైద్యుల సలహాలు, సూచనల మేరకు ఎక్స్‌రే ద్వారా వ్యాధి నిర్ధారణ చేస్తారు అని, ఉచితంగా ఆరునెలలు మీ ఇంటి వద్ద వైద్యం అందిస్తారని ప్రసాద్ పేర్కొన్నారు. ఈ అవగాహన ర్యాలీ లో హెల్త్ సెక్రటరీలు డి.కుమారి, సి.హెచ్.వి ఉమా మహేశ్వరి, ఎస్.కల్పలత, పి.అనూరాధ, జీ.జ్యోతి, అలాగే ఎం.ఎల్.హెచ్.పి లు ఢిల్లీశ్వరి, కుమారి, గ్లోరి, దుర్గా రాణి,దేవి మరియు ఆశా కార్యకర్తలు, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ఉద్యమం లో నిర్వాసితులు భాగస్వామ్యం కావాలి

**- స్టీల్ ప్లాంట్ ఉద్యమం లో నిర్వాసితులు భాగస్వామ్యం కావాలి**

**- ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి**



గాజువాక (విజయభాను న్యూస్ ): ఉద్యమం తీవ్రతరం అవ్వాలి అంటే నిర్వాసితుల కుటుంబాలు ఉక్కు ఉద్య మంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా 26 న మహాప్రధర్శణకు నిర్వాసితులు తరలిరావాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కోరారు. శుక్రవారం టిఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన విలేకరుల సమా వేశంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ భూములు కోల్పోయి ఉద్యో గాలు రాక ఏ ఉపాధి లేక నిర్వాసితులకు అన్యాయం జరిగిందని నిర్వాసితులు అందరూ రోడ్డెక్కితే ఉద్యమం తీవ్రతరం అవుతుంది అని పిలుపు నిచ్చారు. ఉక్కుకార్మికులకు, నిర్వాసితులకు సంపూర్ణ మద్ధతు వైసీపీ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్లాంట్ పరిరక్షణలో నిర్వాసితులకు, కార్మికులకు మొదటి నుంచి వైసీపీ ప్రభుత్వం మద్ధతునిస్తుందని అన్నారు. ప్లాంట్ పరిరక్షణ కోసం పొరాట కమిటీ చేస్తున్న ప్రతి కార్యక్రమానికి వైసీపి ప్రభుత్వం అండగా వుంటుందన్నారు. ఎవరు ఎన్ని అన్న నిస్వార్ధంగా ప్లాంట్ పరిరక్షణకు ప్రభుత్వం సహాయసహకారాలు అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో గొందేసి సత్యారావు, మారుడి పూడి పరదేశి,శంకరనారాయణ, ఎల్లేటి శ్రీనివాస్ పిట్ట రెడ్డి, చిన అప్పారావు,ప్రభాకర్ రెడ్డి, రమణారావు.గొందేసి వెంకట రమణ రెడ్డి,కాకినాడ పెంటరావు, నందిక తాతారావు, పాల అప్పల రెడ్డి, కురాందాసు వంశీ కృష్ణ, పాల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బండి ఈశ్వర్ అధ్యక్షతన

## ఘనంగా మాలమహానాడు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : తిరుపతినగరంలో నిర్వహించిన మాలమహానాడు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బండి ఈశ్వర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమాన్ని కి మాల మహానాడు జాతీయ కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్. వి. ఎల్. రాజు ముఖ్య అతిధిగా ,ప్రధాన వక్త గా జాతీయ గౌరవ అధ్యక్షులు మరియు సుప్రీం కోర్టు న్యాయవాది శ్రీ వడ్లమూరి కృష్ణ స్వరూప్ గారు, దళిత బహుజన పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి జి. ఎల్. కుమార్ పాల్గొని ప్రసంగించారు. మాల జాతి ఎదురుకుంటున్న సామాజిక, రాజకీయ, ఆర్ధిక జీవన సమ స్యలు పైన,దళితుల పైన జరుగుతున్న దాడులు, అత్యాచారం, హత్యలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలునిర్లక్ష్యం, కోన సీమ కు డాక్టర్. బి. ఆర్.అంబేద్కర్ కోన సీమ జిల్లా గా కొన సాగించడానికి జి.వో ఆర్డర్ ను జారి చెయ్యాలని తదితర అంశాలు పైన చర్చించి త్వరలో హలో మాల చలో అసెంబ్లీ లక్ష మంది మాలలు తో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని, రిజర్వేషన్ పూర్తి స్థాయి అమలు జరిగేలా పోరాట కార్యాచరణ ను రూపొందిస్తామని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో విశాఖ పట్నం జిల్లా కోర్టు న్యాయవాది జె. సి. రామకృష్ణ గారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా నియమించారు. నూతనం గా ఎన్నికైన జె. సి. రామకృష్ణ గారిని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు బండి ఈశ్వర్, దళిత బహుజన పార్టీ నేతలు షేక్ జిలానీ వడ్లమూరి కృష్ణ బాబు, అయ్యారావు, మాల మహానాడు నాయకులు బడుగు అచ్చరావు, గతాడ నాగార్జున, తట్టా శ్రీనివాస్, డెక్కల బుజ్జి కొత్తూరు గ్రామ ఉప సర్పంచ్ శ్రీమతి జల్లూరి వెంకట రాజ్య లక్ష్మి కొత్తూరు గ్రామ మాజీ ఎంపిటిసి జల్లూరి చంద్ర రావు, కర్రి వెంకట రమణ బాబు మరియు రాజకీయ, దళిత నాయకులు తది తరులు అభినందనలు తెలిపారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

## కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



ఆనందపురం (విజయభాను న్యూస్) : పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహకాలతో పాటు అభినందించడానికి అంతా సిద్ధం చేసినట్లు విద్యాధికుడు, వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. విద్య అనేది విజ్ఞానం పెంచేది కనుక ఇటువంటి సమయంలో క్రమశిక్షణ పాటించే ఉత్తమ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. తన తండ్రి కోరాడ నాగభూషణరావు ఆర్థిక సాయంతో కార్యక్రమాలు నడిపిస్తున్నట్లు జ్ఞానేశ్వర్ చెప్పారు.

# అప్రమత్తతతో భక్తులకు సేవలు అందించాలి

**- రద్దీ విపరీతంగా ఉన్నందున తగిన చర్యలు తీసుకోవాలి**
**- అధికారులకు ఆదేశలు జారీ చేసిన టీటీడీ ఈవో శ్రీ ధర్మారెడ్డి**



తిరుపతి (విజయభాను న్యూస్): తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉన్నందువల్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తతతో సేవలు అందించాలని టీటీడీ ఈవో శ్రీ ధర్మారెడ్డి ఆదేశించారు. తిరుమల అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శుక్రవారం క్యూ లైన్ ఆస్థాన మండపం దాటిందని చెప్పారు. శనివారం కూడా రద్దీ క్రమేపీ పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు సదుపాయాల కల్పనలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత కొన్ని నెలలుగా గురువారం నుంచి ఆదివారం వరకు భక్తుల రద్దీ విపరీతంగా ఉంటోందని ఈవో వివరించారు. ఇందుకై ఆలయంలో, సన్నిధి నుండి వెండి వాకిలి, వెండివాకిలి నుండి మహద్వారం వరకు అదనంగా అధికారులను నియమించి, షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. రద్దీ రోజుల్లో రోజుకు 90 వేల మందికి పైగా దర్శనం చేసుకుంటున్నారని ధర్మారెడ్డి చెప్పారు. క్యూ లోని భక్తులకు తాగునీరు, అన్న ప్రసాదాలు ఇబ్బంది లేకుండా అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్యూ లైన్ల నిర్వహణ లో టీటీడీ విజిలెన్స్ మరియు సెక్యూరిటీ అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యాధికారి తిరుమల లో పరిశుభ్రతతో పాటు భక్తులకు నిరంతరా యంగా తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రిసెప్షన్ అధికారులు గదుల కేటాయింపులో అలస్యం లేకుండా చూడాలన్నారు. క్యూ లైన్లు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1, మరియు 2 , నారాయణ గిరి ఉద్యాన వనంలో వేచి ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు తాగునీరు, అన్నప్రసా దాలు అందించాలని చెప్పారు.

తిరుమల లో వాహనాల రాక పోకల వల్ల ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కల్యాణకట్టలో రోజుకు సుమారు 40 వేల మంది భక్తులు తలనీలాలు సమర్పిస్తున్నారని, రద్దీ కి తగినట్లు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. చీఫ్ ఇంజనీర్ శ్రీ నాగేశ్వరరావు, ఎస్ ఈ 2 శ్రీ జగదీశ్వర రెడ్డి ,విజిఓ శ్రీ బాలిరెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల మీద కక్ష సాధింపే వైకాపా లక్ష్యం

**- విశాఖ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్షాల మీద కక్ష సాధింపులే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని విశాఖ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడ్డుగోలు కేసులు పెట్టి ఎఫ్.ఐ.ఆర్ ని రహస్యంగా పెట్టుకోవడం, అక్రమంగా అరెస్ట్ లను ఎన్నో సార్లు నిరసనలు చేశామన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను పోలీసులు, నాయకులు అనుసరించాలి కానీ ధర్మాసనాన్ని కూడా ధిక్కరించి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు.పబ్లిక్ దోమయిన్ లో పెట్టకుండా అక్రమంగా అయ్యన్నపాత్రుడు ఇల్లు కూల్చేశారు. పోలీస్ మరియు అధికార యంత్రాం గాన్ని ఉపయో గించుకుని వారి అధికారాలను వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు పిఎస్ నాయుడు మాట్లాడుతూ ఎవరైనా అరెస్ట్ చెయ్యాలంటే చట్టంలో కొన్ని రూల్స్ ఉన్నాయి.

కానీ వాటిని పక్కనపెట్టి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ అరెస్టు చేస్తున్నారని ఆరోపిం చారు. పోలీసులు ఎఫ్.ఐ. అర్. పెట్టి సమగ్ర దర్యాప్తు చేసి నేర నిర్ధారణ అయ్యాక అరెస్ట్ చేయాలని తెలియజేశారు.

ఎఫ్.ఐ. అర్ పెట్టకుండా అయ్యన్న పాత్రుడు కి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, అక్రమంగా చొరబడటం పోలీసుల చర్యలకు నిదర్శనమన్నారు.ఎంటువంటి సమాచారం ఇవ్వకుండా పోలీసులు చేసిన చర్యలపై యాక్షన్ తీసుకుంటా మన్నారు. ఈ సమావేశం లో పార్లమెంటు లీగల్ సెల్ అధ్యక్షులు కె.వి స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమణ, రాష్ట్ర లీగల్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి వెన్నెల ఈశ్వరరావు,ఆర్ విశ్వనాథ్, ఏం శోభన్, ఆర్ పీ సుబుద్ధి, దిలీప్ పాల్గొన్నారు.

# కరణ్ అర్జున్ హీరో అభిమన్యు ను అభినందించిన వెలమ సంఘం నాయకులు



నరసన్నపేట (విజయభాను న్యూస్) : శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదల కాబోతున్న కరణ్ అర్జున్ సినిమా హీరో పోన్నాన అభిమన్యు ను వెలమ సంఘం నాయకులు నరసన్నపేట పట్టణంలో అభినందించారు. వెలమ బంధువు కీ.శే. పోన్నాన సోమేశ్వర రావు కుమారుడు అభిమన్యు సినిమా హీరోగా రాణించడం అభినందనీయమని అన్నారు. అభిమన్యు నటించిన కరణ్ అర్జున్ సినిమా విజయవంతం కావాలని ఆశీస్సులు అందజేస్తూ హీరో హీరోయిన్ లకు పుష్పగుచ్చాలు అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. రెండు రాష్ట్రాల ప్రజలు అందరూ ఈ సినిమాను చూసి విజయవంతం చేయాలని కోరారు. తమ విజయానికి తోడ్పాటును అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో లో వెలమ సంఘం నాయకులు డా. పొన్నాడ గణేష్, డా. ముద్దాడ బాల భూపాల నాయుడు,ఆంధ్ర ప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు మన్మధరావు, డా.పాగోటి శంకర్రావు,బుద్ధల రాజశేఖర్, పాగోటి అప్పాజి మాస్టారు, పట్ట లక్ష్మణరావు అల్లు అప్పన్న,పంగ జనార్ధన్ రావు, ముద్దాడ కృష్ణ, పాగోటి జానకిరావు , పోగొటి ధర్మారావు, నాయుడు,డా ముద్దాడ రాజేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో ఉద్యానవనం ప్రాంతం అభివృద్ధి

## ఇచ్చిన హామీ నెరవేర్చిన సి.యం.జగన్ : రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం : అందరి సహకారంతో ఉద్యానవనం ప్రాంతం అభివృద్ధి చేస్తామని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చినట్లు పేర్కొన్నారు. శుక్రవారం పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో రెవెన్యూ, ఉద్యాన వన, వ్యవసాయ శాఖలు ఏర్పాటు చేసిన తిత్లీ తుఫాన్ పంట నష్ట పరిహారంనకు సంబంధించి అదనపు పరిహారం పంపిణీ కార్యక్రమంలో శాసన సభాపతితో పాటు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి ధర్మాన ప్రసాదరావు, పాడిపరిశ్రమ అభివృద్ధి, పశు సంవర్ధక, మత్స్య శాఖల మంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ, జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడం తిప్పను మాట తప్పని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ అమలు చేసారని, ముఖ్యమంత్రి మానవతావాదన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చేయడానికి అంతా కలిసికట్టుగా సహకారం అందిస్తామని చెప్పారు. అవినీతి లేని పాలన, నాణ్యమైన విద్య, పేదరికం విద్యకు అడ్డంకి కాకుండా ఉండే విధంగా ముఖ్యమంత్రి అన్ని చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇటు సంక్షేమం అటు అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలన నిర్వహిస్తున్నారు. 2018 అక్టోబర్ 11న వచ్చిన తిత్లీ తుఫానులో దెబ్బతిన్న జీడి, కొబ్బరి రైతులకు నేనున్నానని అంటూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అదనపు పరిహారాన్ని అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్లు శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ విద్య, ఆదునాతన జీవనానికి కావలసిన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోను, సమాజంలో నిరాశ నిస్పృహలు తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అవినీతికి అవకాశం లేకుండా ప్రభుత్వ పథకాలు అందిస్తుందన్నట్లు చెప్పారు. ప్రజలు రాజ్యాంగంలో ఉన్న హక్కులను అనుభవించే సమయమన్నారు. ఈ ప్రాంతానికి వంశధార నుండి తాగునీరు తరలించే ప్రాజెక్టుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారికి డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మహిళలు, రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు నేరుగా జమచేస్తున్నట్లు తెలిపారు. ఏ విధమైన అవినీతి లేకుండా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంత కష్టాల్లో ఉన్నప్పటికీ తిత్లీ బాధితులకు ఇచ్చిన హామి నేరవేర్చినట్లు చెప్పారు. మరో 6 వేల మంది పరిహారం అందని వారు ఉన్నారని, వారి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు పేర్కొన్నారు. విద్యకు అవసరమైన సౌకర్యాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. 2018 అక్టోబర్ 11న వచ్చిన తిత్లీ తుఫానులో దెబ్బతిన్న జీడి, కొబ్బరి రైతులకు నేనున్నానని అంటూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అదనపు పరిహారాన్ని అందిస్తా మని హామీ ఇవ్వడం జరిగిందని, రూ.182.60 కోట్లను అదనపు పరిహారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని 59,829 ఎకరాల్లో జీడి, 12,56,229 కొబ్బరి పంట నష్టపోగా, దీనివలన 1,06,592 మంది రైతులు నష్టపోయారని, ఎన్.డి.ఆర్.ఎఫ్ మరియు ఎస్.డి.ఆర్.ఎఫ్ చట్ట పరిధి మేరకు గత ప్రభుత్వం రూ.257.83 కోట్లను నష్టపరిహారాన్ని చెల్లించగా, ప్రస్తుత ముఖ్యమంత్రి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హెక్టారు జీడి పంటకు రూ.30,000/-ల నుండి రూ.50,000/-లు, కొబ్బరి చెట్టుకి రూ.1,500/-లకు బదులుగా రూ.3,000/-ల అదనపు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, దీనివలన 64,413 మంది జీడి రైతులకు రూ.39.65 కోట్లు, 26,376 కొబ్బరి రైతులకు రూ.142.95 కోట్లు, 90,789 మంది రైతులకు రూ.182.60 కోట్లు చెల్లింపులు చేస్తున్నట్లు వివరించారు.

జిల్లా పరిషత్ ఛైర్మన్ పిరియా విజయ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి తిత్లీ తుఫాన్ తీరని నష్టం చేసినట్లు చెప్పారు. నష్టపోయిన రైతులకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారం చాలదని గ్రహించి అదనపు పరిహారం చెల్లించేందుకు ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ నెరవేర్చారన్నారు. ఉద్యానవనం ప్రాంతానికి శుద్ధ జలాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి డా.సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ తిత్లీ తుఫాన్ ఉద్యానవనం ప్రాంతంలో ఎంతో నష్టం కలిగించిందని పేర్కొన్నారు. జిల్లాలో 90,789 మంది జీడి, కొబ్బరి రైతులకు రూ.182.60 కోట్లు అదనపు చెల్లింపు జరుగుతుందని తెలిపారు. కొబ్బరి, జీడి పంటలకు అదనపు పరిహారం చెల్లించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చినట్లు వివరించారు. అమ్మ ఒడి పథకం చెల్లించేందుకు ముఖ్యమంత్రి జిల్లాకు వస్తున్నట్లు చెప్పారు. వంశధార నిర్వాసితులకు పరిహారం చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాధితులకు ఆర్థిక సహాయం ఇస్తున్నామని, హరిపురం, పలాస, తదితర ప్రాంతాల్లో అదనపు డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ప్రాంతంలో 50 కోట్ల రూపాయలతో ఒక ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. వంశధార నుండి 700 కోట్ల రూపాయలతో శుద్ధ జలాలు ఈ ప్రాంతానికి తాగునీరు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.



జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ 2018 లో వచ్చిన తిత్లీ తుఫాన్ కొబ్బరి, జీడి తదితర పంటలకు నష్టం వాటిల్లిందని వివరించారు. లబ్ధిదారులకు మరింత అదనపు పరిహారం చెల్లించాలని ఉద్దేశం తో రాష్ట్ర ముఖ్యమంత్రి లిమిట్ మించి అదనపు పరిహారం చెల్లిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 90,789 మంది జీడి, కొబ్బరి రైతులకు రూ.182.60 కోట్లు అదనపు చెల్లింపు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ తిత్లీ తుఫాన్ నష్టం పార్టీలకు అతీతంగా అందరికీ సమానంగా అదనపు పరిహారం అందించినట్లు చెప్పారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అదనపు పరిహారం చెల్లించినట్లు తెలిపారు. రైతులకు ముఖ్యమంత్రి ఎల్లవేళలా అండగా ఉంటారన్నారు. మరింత అభివృద్ధికి చర్యలు తీసుకుంటారని వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ సమానంగానే అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

శాసవ మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈ ప్రాంతంలో చేసిన పాదయాత్రలో నష్టపోయిన రైతులతో నష్టపరిహారం పై మాట ఇచ్చి, పార్టీలకు అతీతంగా అదనపు నష్టపరిహారం చెల్లించినట్లు వివరించారు.

పాతపట్నం శాసన సభ్యులు రెడ్డి శాంతి మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యమంత్రి పాదయాత్ర చేసిన సమయంలో బాధితుల పడిన కష్టాలను చూసి తిత్లీ తుఫాన్ బాధితులకు అదనపు నష్ట పరిహారానికి హామీ ఇచ్చారని, ఇచ్చిన హామి నెరవేర్చారన్నారు. పాతపట్నం నియోజకవర్గానికి 9 కోట్ల రూపాయలు అదనపు నష్ట పరిహారం వచ్చినట్లు వివరించారు.

ముందుగా జ్యోతి వెలిగించి, అనంతరం మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైయస్ రాజశేఖర రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్, జడ్పీటీసీ సభ్యులు ఎం. రత్నాలు, ఎంపిపి ఉంగ ప్రవీణ, సర్పంచ్ టి. మదన్, టెక్కలి ఆర్డీవో సీతారామమూర్తి, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, ఉద్యాన వన శాఖ ఎడి ప్రసాదరావు, ఎంపిటిసి ఎం. పాపారావు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అదనపు పరిహారం నమూనా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

# ధాన్ ఫౌండేషన్ పేదల కోసం చేస్తున్న కృషిని అభినందనీయం

## ధాన్ ఫౌండేషన్ రెండు రోజుల విశాఖపట్నం సింపోజియం ప్రారంభించిన జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ధాన్ ఫౌండేషన్ రెండు రోజుల విశాఖపట్నం సింపోజియంను ప్రారంభించిన జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ. శుక్రవారం ఆయన ఆంధ్రా యూనివర్సిటీ ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్ లో విశాఖపట్నం సింపోజియం జివిఎంసి కమీషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధాన్ ఫౌండేషన్ పేదల కోసం చేస్తున్న కృషిని అభినందించారు. మహిళల భాగస్వామ్యంతోనే వైజాగ్ సిటీని ప్లాస్టిక్ రహిత, కాలుష్య ఫ్రీ నగరంగా తయారు చేయడం సాధ్యం అవుతుందని అన్నారు. అనంతరం పట్టణ నీటి వనరుల అభివృద్ధి, క్యూర్ ప్రాజెక్టును ప్రారంభించారు.

ఈ ప్రాజెక్టు ద్వారా పట్టణ నీటి వనరులను ఆక్రమణలు నుంచి ప్రజలే రక్షకులుగా చేయడం లక్ష్యమని తెలిపారు. నగరంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలని అందుకు ధాన్ పౌండేషన్ సహకారం ఎంతోఉందని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజరు శుభకర్ మాట్లాడుతూ మహిళ సాధికారతలో బ్యాంక్ లింకేజీ అనేది ప్రధాన భూమిక పోషిస్తున్నది. బ్యాంక్ అన్ని విధాలా సహాయ సహకారాలని అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ కృష్ణ మోహన్ మహిళలు సంఘాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. అటువంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం అన్నారు. హెచ్.పి.సి.ఎల్ మేనేజరు ప్రభాకర్, కాళీ మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణకు ధాన్ ఫౌండేషన్ తో కలసి పనిచేస్తున్నామన్నారు. ఈ రోజు 2 పీపుల్ కన్వెన్షన్ లు, 3 వర్క్ షాపులు జరిగాయి. దీనిలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన 300 మంది కమ్యూనిటీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియను సంస్థాగతీకరించడం ద్వారా కమ్యూనిటీ స్వరాజ్యాన్ని నిర్మించడంలో పొదుపు మరియు వారి సమాఖ్యల పాత్ర లను, నీటి సంరక్షణలో రైతులు అనుసరిస్తున్న పద్ధతులు, సమస్యలు, ప్రధాన స్రవంతితో కలసి పనిచేయడం, సి.ఎస్.ఆర్ ఫర్ డెవలప్మెంట్ ద్వారా పేదరిక నిర్మూలన అంశాలను చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదురై నుంచి వచ్చిన ఎ. గురునాథన్, జానకి రామన్, శివానందం, లోకేష్, మోహన్ పాల్గొన్నారు. తెలంగాణా లీడర్లు బోడా రావు, యాదమ్మ, వనజ చిత్తూరు లీడరు, వైజాగ్ లీడరు శోభన లక్మి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో దాన్ సిబ్బంది శైలజ, ధనలక్ష్మి, సుభాషిణి, మురళి, పృథ్వి, రజని, వసంత, రాజు, నాయకులు పాల్గొన్నారు.

# ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయండి

## - వైకాపా ఉత్తర ముఖ్యనాయకులతో కె.కె రాజు సమావేశం



సీతమ్మధార (విజయభాను న్యూస్) : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పార్టీ నాయకులకు సూచించారు. ఈ మేరకు వైసిపి ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ప్లీనరీ సమావేశానికి సంబంధించి విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఈనెల 26వ తేదీన పోర్టు కళావాణి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామని, అదేవిధంగా జూలై 3వ తేదీన జిల్లా స్థాయిలో,అలాగే జూలై 8,9 తేదీల్లో రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తెలియజేసే విధంగా నియోజకవర్గంలో పార్టీ కమిటీలను ఏర్పాటు చేస్తామని,వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరు విచ్చేసి ప్లీనరీ సమావేశంను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,విశాఖ ఉత్తర నియోజకవర్గ ప్లీనరీ పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు, రాష్ట్ర & బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను విరివిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

## యువతకు అప్రెంటిస్ షిప్ స్కిల్ సంస్థ ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి

## - జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లికార్జున

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మొక్కలను విరివిగా నాటడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించి భావి తరాలకు మేలు చేయవచ్చని జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లికార్జున అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన మొక్కల పెంపకం , నైపుణ్య అభివృద్ధి శిక్షణ, కార్పొరేట్ సామాజిక భాద్యత మొదలగు అంశముల పై కేంద్ర ప్రభుత్వ రంగ యూనిట్లు మరియు పెద్ద పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న పరిశ్రమల ప్రతినిధులు అందరికీ ధన్యవాదములు తెలియపరుస్తూ, ఇదే స్ఫూర్తితో జులై 31 లోపు జిల్లా వ్యాప్తంగా పది లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయమతంగా పూర్తి చేయాలన్నారు. సరిపడా స్థలాలు లేని వారికి మొక్కలు నాటేందుకు భూమి మరియు స్థలాలను అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ ప్రక్రియను అనుసరించాలన్నారు. మొక్కలను విరివిగా నాటడం వల్ల పర్యావరణ పరిరక్షించి భావి తరాలకు మేలు చేయవచ్చన్నారు.

# కిదాంబి శ్రీకాంత్, షేక్ జాఫ్రిన్‌లను సన్మానించిన సీఎం జగన్





అమరావతి (విజయభాను న్యూస్) : భారత స్టార్ షట్లర్ కిదాంబి శ్రీకాంత్, ఇండియన్ డెఫిలింపియన్ టెన్నిస్ ప్లేయర్ షేక్ జాఫ్రిన్‌ను ఏపీ సీఎం జగన్ అభినందించారు. సచివాలయంలో సీఎంను శ్రీకాంత్, షేక్ జాఫ్రిన్ కలిశారు. ఇటీవల బ్యాంకాక్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక థామస్ కప్ విజయంలో కీలకపాత్ర పోషించిన భారత స్టార్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్, బధిరుల ఒలింపిక్ క్రీడలు (డెఫిలింపిక్స్-2022)లో కర్నూలుకు చెందిన జాఫ్రిన్ కాంస్య పతకం సాధించడంపై సీఎం ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికలపై ఏపీ ప్రతిష్ఠ చాటడంపై జగన్ అభినందించారు. షేక్ జాఫ్రిన్‌కు అర్హతలను బట్టి ప్రభుత్వ ఉద్యోగం, నగదు ప్రోత్సాహం ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం తరఫున వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లు అందుబాటులో ఉంచాలని సీఎంవో అధికారులకు సూచించారు. అనంతరం శ్రీకాంత్, జాఫ్రిన్‌ను సీఎం జగన్ సన్మానించారు.



పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు విడదల రజిని

# బాలినేని.. మీ అనుచరులకు ఇది పద్ధతి కాదని చెప్పండి

## జనసేన అధినేత పవన్ కల్యాణ్



అమరావతి: మహిళలపై వ్యక్తిగత దూషణలకు దిగింకచపరిస్తే బలంగా సమాధానం చెప్పాల్సి ఉంటుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ హెచ్చరించారు. జనసేన అధికార ప్రతినిధిపై వైకాపా ఎమ్మెల్యే అనుచరులు వ్యక్తిగత దూషణలకు దిగడాన్ని పవన్ తీవ్రంగా ఖండించారు. ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.''రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణమే. కానీ, స్థాయి దాటి ఆడబిడ్డలపై వ్యక్తిగత దూషణలకు దిగితే బలంగా సమాధానం చెబుతాం. మా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణకి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అనుచరులు ఫోన్ చేసి అమర్యాదకరంగా మాట్లాడటం ఏం పద్ధతి. ఈవిషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా సదరు ఎమ్మెల్యేకి రాయపాటి అరుణ తెలిపారు. ఆ విషయాన్ని ప్రసారం చేసిన మీడియాను బెదిరించే విధంగా కేసులు నమోదు చేయడం అప్రజాస్వామికం. రెండు టీవీ ఛానెళ్లపై కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. ఎమ్మెల్యే బాలినేనికి చెప్పేది ఒక్కటే... మీ అనుచరులకు ఇది పద్ధతి కాదని చెప్పండి. రాజకీయాల్లో విధి విధానాలపై మాట్లాడుకుంటాం... వ్యక్తిగత దూషణలకు దిగడం ఆమోదయోగ్యం కాదు. టీవీఛానెళ్లపై పెట్టిన కేసులు ఉపసంహరించుకుని సమస్యకు ముగింపు పలకాలి'' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# వార్డు ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వార్డు ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె మూడోవ జోన్, 23వ వార్డు పరిధిలోని కెఆర్ఎం కాలనీలో సుమారు రూ.30.60లక్షల వ్యయంతో పలు సిసి రోడ్ల నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు, వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వార్డులో ప్రజలకు మెరుగైన సదుపాయాలు, సంక్షేమ పథకాలుపై ప్రత్యేక దృష్టిని సారించాలని తెలిపారు. నేడు జగనన్న పాలనలో ప్రతి వార్డును ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నామని, అందులో భాగంగా రూ.8.60 లక్షల వ్యయంతో భారత్ రెసిడెన్సి రోడ్డు, రూ.12 లక్షల వ్యయంతో రైతు బజార్ రోడ్డు, రూ.10 లక్షల వ్యయంతో ఏ.ఎం.జి. హాస్టల్ వరకు బి.టి.రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ పనులను త్వరతగతిన ప్రారంభించి నెల రోజుల్లో పూర్తి చేయాలని గుత్తేదారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు, వైయస్సార్ సిపి నాయకులు గుడ్ల సత్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com